batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట
25 ఆగస్టు 2026
మంగళవారం

# అమెరికా పర్యటన రద్దు తెలంగాణ పట్ల వివక్ష చూపడమే..

- కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించింది
- గుజరాత్‌కు ఒక న్యాయం..
- తెలంగాణకు ఒక న్యాయమా..
- తన అమెరికా పర్యటన రద్దును ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, బతుకమ్మ :అమెరికా పర్యటనకు అనుమతిని రాజకీయ కారణాలతో తిరస్కరించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైజింగ్ 2047 దార్శనికతలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక స్పష్టమైన లక్ష్యంతో తలపెట్టిన ఈ పర్యటనను అడ్డుకోవడమంటే తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించడమేనని నిరసనను వ్యక్తం చేశారు.

02



## ఏసీబీ వలలో స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్

### లంచం తీసుకుంటూ దొరికిన సీనియర్ అసిస్టెంట్ కూడా..

02



నిర్మల్, బతుకమ్మ : నిర్మల్ జిల్లాలో ఆడిట్ రిపోర్టుల విషయంలో అనుకూలంగా ఇచ్చేందుకు లంచం తీసుకుంటూ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ తో పాటు అదే కార్యాలయంలో పని చేసే సీనియర్ అసిస్టెంట్ అవినీతి నిరోధక శాఖకు చిక్కారు.






## గురువారం కోర్టులకు

# స్పెషల్ హాలిడే ప్రకటించిన హైకోర్టు

- గురువారం కోర్టులకు స్పెషల్ హాలిడే ప్రకటించిన హైకోర్టు
- బుధ,గురు, శుక్రవారాలు కోర్టులకు సెలవు
- 27 వ తేదికి పోస్ట్ చేసిన కేసులు 31 న పిలవడం జరుగుతుంది
- నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు,ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి వెల్లడి

02

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గురువారం స్పెషల్ హాలిడే ప్రకటించినట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు,ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారని అన్నారు. బుధవారం ముస్లింల మిలద్ -ఉన్ -నబి పండుగ, శుక్రవారం హిందువుల పవిత్ర రాఖీ పూర్ణిమ పండుగ నేపథ్యంలో హైకోర్టు 2026 వార్షిక క్యాలండర్‌లోనె సెలవు ప్రకటించారు. గురువారంస్పెషల్ హాలిడే గా డిక్లెర్ చేయడంతో వరుసగా బుధవారం, గురువారం, శుక్రవారం కోర్టులకు సెలవు రోజులు రానున్నాయి. కోర్టులు గతంలో ఆగస్టు 27 వ తేదీకి పోస్ట్ చేసిన అన్ని రకాల కేసులు 31వ తేదీన పిలవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.గురువారం స్పెషల్ హాలిడే ఇస్తున్నందున డిశంబర్ 12 వ తేదీన వర్కింగ్ డే గా విధులు నిర్వహిం చాల్సింది ఉంటుందని హైకోర్టు నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు వారు వివరించారు.

## ఏసీబీకి చిక్కిన ఆర్ఐ జిపీఓలు



యాదాద్రిభువనగిరి, బతుకమ్మ :లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ పాలనాధికారి ఏసీబీకి చిక్కారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా లో రూ.14 వేల లంచం తీసుకుంటూ అలేరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేముగంటి పురుషోత్తమరావు, కొలనుపాక గ్రామ పాలనాధికారి షేక్ అహ్మద్ ఏసీబి అధికారులకు పట్టుబడ్డారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అధికారిక నివేదిక జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబి తెలిపింది. ఏసీబి నల్గొండ రేంజ్ అధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఇద్దరు రెవిన్యూ ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని,రూ.14 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ నాంపల్లి ఏసీబి ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కేసు దర్యాప్తులో ఉందని ఏసీబి అధికారులు తెలిపారు



## పోలీసు ప్రజావాణికి

# 32 ఫిర్యాదులు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పోలీసు ప్రజావాణికి 32 ఫిర్యాదులు రాగా వాటిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం నిజామాబాద్ పోలీస్ ప్రధానకార్యాలయంలో స్వీకరించారు. ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం

వివరాలు 2 లో...

## లండన్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి

# 'మీట్ అండ్ గ్రీట్'

- పెట్టుబడులు, విద్యారంగ బలోపేతం, తెలంగాణ అభివృద్ధిపై చర్చలు
- ఎన్నారైలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తలు, నిపుణులతో సీఎం ముఖాముఖి
- ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ పీసీసీ ఎన్నారై కన్వీనర్ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్'




వెబ్ డెస్క్, బతుకమ్మ:తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి లండన్ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులు, ఇండియన్, తెలుగు కమ్యూ నిటీ ప్రతినిధులతో ప్రత్యేక 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ లండన్‌లోని ప్రముఖ తాజ్ హోటల్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ పీసీసీ ఎన్నారై కన్వీనర్, ఇండియన్ కమ్యూనిటీ నాయకుడు, నిజామాబాద్ వాసీ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యూకేలోని తెలుగు కమ్యూనిటీ నాయకులు,

వివరాలు 2 లో...

# లండన్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి 'మీట్ అండ్ గ్రీట్'





వివిధ రంగాలకు చెందిన నిపుణులు, పెట్టుబడిదారులు, విద్యావేత్తలు, ఎన్నారైలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ అభివృద్ధి, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రవాస తెలంగాణ సమాజంతో ప్రభుత్వ అనుసంధానం, భవిష్యత్ కార్యాచరణ వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవాసులతో ముఖాముఖిగా చర్చించారు. రాష్ట్ర ప్రగతికి ప్రవాసుల అనుభవం, నైపుణ్యం, పెట్టుబడులు, ఆలోచనలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు.

తెలంగాణ రైజింగ్‌కు ప్రవాసులు భాగస్వాములు కావాలి....

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణ రైజింగ్'కు ప్రవాస భారతీయులు బలమైన మద్దతుదారులుగా, రాయబారులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆర్థిక, ఆవిష్కరణల శక్తి కేంద్రంగా తెలంగాణ ఎదుగుతున్న ప్రయాణంలో ప్రవాసులు చురుకైన భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. ఎన్నారైలు, పెట్టుబడిదారులు, వివిధ రంగాల నిపుణులతో స్వయంగా మమేకమైన సీఎం.. రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే కొత్త ఆలోచనలు, సూచనలు అందించాలని కోరారు. ప్రవాస తెలంగాణ సమాజం మధ్య నెట్ వర్క్ ను మరింత బలోపేతం చేయడం ద్వారా తెలంగాణలో కొత్త అవకాశాలను సృష్టించేందుకు కలిసి పనిచేయాలని సూచించారు.

పెట్టుబడులు, విద్యపై ప్రత్యేక దృష్టి....

కార్యక్రమంలో పెట్టుబడులు, విద్యారంగం, ఎన్నారైలతో తెలంగాణ ప్రభుత్వ అనుసంధానం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. యూకే, యూరప్‌లో ఉన్న పెట్టుబడిదారులు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా మరింత అనుకూల వాతావరణం కల్పించడం, విద్యారంగంలో అంతర్జాతీయ అనుభవాన్ని రాష్ట్రానికి అనుసంధానం చేయడం, ప్రవాస నిపుణుల సేవలను తెలంగాణ అభివృద్ధికి వినియోగించుకోవడం వంటి అంశాలపై చర్చ జరిగింది.

సీఎం రేవంత్ రెడ్డిపై సుధాకర్ గౌడ్ ప్రశంసలు....

కార్యక్రమ నిర్వాహకుడు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ పీసీసీ ఎన్నారై కన్వీనర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి లండన్‌తో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. గతంలో లండన్ పర్యటన సందర్భంగా గల్ఫ్ ఎన్నారైలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని, ఆయనకు లండన్‌లోనే కాకుండా యూకేలోని ప్రవాస భారతీయులు, తెలంగాణ సమాజంలో పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారని సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేసినా, ఆయనకు అండగా నిలిచే అభిమానులు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు.

ఎన్నారైలకు తెలంగాణ ప్రభుత్వంతో మరింత బలమైన కనెక్టివిటీ.....

యూకేలో ఉన్న పెట్టుబడులు, విద్యా అవకాశాలు, ఎన్నారైల అవసరాలకు తెలంగాణ ప్రభుత్వంతో నేరుగా అనుసంధానం కల్పించేలా ఒక బలమైన వారధి ఉండాలని సుధాకర్ గౌడ్ కోరారు. యూకేలోని తెలంగాణ సమాజం, పెట్టుబడిదారులు, విద్యావేత్తలు రాష్ట్ర ప్రభుత్వంతో మరింత సమన్వయంతో పనిచేసేలా ప్రత్యేక వ్యవస్థ అవసరమని సూచించారు. ఈ ప్రతిపాదనపై మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సుధాకర్ గౌడ్ తెలిపారు. డిసెంబర్‌లో నిర్వహించనున్న తదుపరి గ్లోబల్ సమ్మిట్ బిజినెస్ మీట్‌కు యూకేలోని పెట్టుబడిదారులు, నిపుణులను ఆహ్వానిస్తామని వారు వెల్లడించినట్లు చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఎన్నారై పాలసీ, ఇన్వెస్ట్ మెంట్ పాలసీ గురించి సవివరంగా వివరించారు. అలాగే యూకే, యూరప్‌కు భారత్‌తో వేగవంతమైన కనెక్టివిటీ ఉన్నందున, అక్కడి ఎన్నారైలు, పెట్టుబడిదారులు, నిపుణులకు అనుకూలంగా ప్రత్యేక విధివిధానాలను రూపొందించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

విద్యారంగంపై ప్రశ్నోత్తరాల సెషన్....

కార్యక్రమంలో నిర్వహించిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో తెలంగాణ విద్యా వ్యవస్థకు సంబంధించిన అంశాలు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దడం వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఎన్నారైలు, విద్యావేత్తలతో సుదీర్ఘంగా చర్చించారు. విదేశాల్లో పనిచేస్తున్న తెలంగాణకు చెందిన నిపుణుల అనుభవం, జ్ఞానం, ఆలోచనలను రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించుకునేలా ప్రభుత్వం, ప్రవాస తెలంగాణ సమాజం మధ్య మరింత సమన్వయం అవసరమని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

'లెట్స్ యునైట్.. లెట్స్ ఎంగేజ్.. లెట్స్ బిల్డ్ ఎ బెటర్ తెలంగాణ'....

"ౡవ్'ం ఖఅత్‌వ. ౡవ్'ం జుఅస్త్రుఝస్త్రవ. ౡవ్'ం దీబఱశ్రీస ఖ దీవ్‌వతీ ఎవశ్రీఖఅస్త్రుఝఅఖ" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రవాస తెలుగువారిలో నూతన ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణ అభివృద్ధిలో ఎన్నారైల భాగస్వామ్యాన్ని మరింత పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, విదేశాల్లోని నిపుణుల అనుభవాన్ని తెలంగాణ ప్రగతికి వినియోగించుకోవడం, ప్రభుత్వంతో ప్రవాస సమాజానికి మరింత బలమైన అనుసంధానం కల్పించడం వంటి అంశాలపై సమావేశం ద్వారా స్పష్టమైన దిశ ఏర్పడింది. సుధాకర్ గౌడ్ నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ 'లండన్ మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం ప్రవాస తెలంగాణ సమాజం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్య అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచింది. తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, అంతర్జాతీయ అనుభవాలను రాష్ట్ర ప్రగతికి అనుసంధానం చేసే దిశగా ఈ సమావేశం కీలకంగా మారింది.

## అమెరికా పర్యటన రద్దు తెలంగాణ పట్ల వివక్ష చూపడమే...

ముఖ్యమంత్రి అమెరికా పర్యటనను తిరస్కరించడంపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

"అమెరికా పర్యటనకు సంబంధించి సమగ్ర వివరాలను కేంద్ర విదేశీ మంత్రిత్వ శాఖకు తెలియజేయడం జరిగింది. ఈ పర్యటనలో రహస్యాలేమీ లేవు. దాపరికం లేదు. రాజకీయ కారణాలతో అనుమతి తిరస్కరిస్తున్నామని చెప్పడం 4 కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమే. తెలంగాణ ప్రభుత్వం ఈ పరిణామాలను ముక్తకంఠంతో ఖండిస్తుంది. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ నిరసన తెలియజేస్తుంది" అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ పట్ల వివక్ష చూపడమే. తెలంగాణ పట్ల చులకన భావం, చిన్నచూపు సరికాదు. రాజకీయ కారణాలతో పర్యటనను తిరస్కరించడమంటే ఏంటి. దేశ ఫెడరల్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. దీనిని ముక్తకంఠంతో ఖండిస్తున్నాం" అని అన్నారు.

ఫెడరల్ వ్యవస్థలో ఇలాంటి ధోరణులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలను చెడగొడుతుందని వ్యాఖ్యానించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సిద్ధాంత వైరుధ్యాలు ఉండొచ్చు. కానీ సత్సంబంధాలు ఉండాలి. తెలంగాణ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనను తిరస్కరించడాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తుతామని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడం, టెక్నాలజీ ప్రమోషన్‌లో భాగంగా ఈ ఏడాది నిర్వహించబోయే ఇన్వెస్ట్ తెలంగాణ (×అజవర్ ఎవశ్రీఖఅస్త్రుఝఅఖ) సమ్మిట్‌లో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించడానికి అమెరికా పర్యటన తలపెట్టామని వివరించారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో పెట్టుబడుల కోసం గుజరాత్ సీఎం పర్యటనకు అనుమతించి తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనకు నిరాకరించడమేంటని ప్రశ్నించారు.

తెలంగాణ రైజింగ్ 2047 (ఎవశ్రీఖఅస్త్రుఝఅఖ =ఔఏఅస్త్ర 2047) లక్ష్య సాధనకు అనుగుణంగా, వికసిత్ భారత్ 2047 ఆలోచనల మేరకు దేశం ఆర్థికంగా వృద్ధిని సాధించాలన్న ఆలోచనతో విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడానికి అమెరికా పర్యటన తలపెట్టామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఖరితో తెలంగాణకు రావలసిన పెట్టుబడులు రాకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

"ముఖ్యంగా తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని భావించి, ప్రణాళికాబద్ధంగా పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నాం. ఇందులో భాగంగానే విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను సంప్రదించి విదేశీ పర్యటన ఖరారు చేసుకోవడం గతంలోనూ, ఇప్పుడూ జరుగుతోంది. దురదృష్టవశాత్తు ఇంగ్లండ్ దేశానికి అనుమతించి అమెరికాకు తిరస్కరించారు.

తిరస్కరించడమే కాకుండా తమ పర్యటనపై అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేస్తూ తప్పుదోవ పట్టించే విధంగా కొందరు మాట్లాడుతున్నారు. పర్యటనకు సంబంధించిన వివరాలు ఇవ్వలేదన్న ఆరోపణలు చేస్తున్నందున, విదేశీ పర్యటనకు సంబంధించి క్లియరెన్స్ కోసం చేసిన దరఖాస్తులో స్పష్టంగా చెప్పా"మన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖకు చేసిన దరఖాస్తు అంశాలను చదివి వినిపించారు.

"అధికార పర్యటన సందర్భాల్లో ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు పర్యవేక్షిస్తాయి. ఇందులో దాపరికం ఉండదు. రాయబార కార్యాలయ అధికారులు పర్యటనను పర్యవేక్షించడమే కాకుండా ప్రతి సమావేశంలోనూ పాల్గొంటారు.

ప్రతి సమావేశంలో చర్చించిన అంశాలన్నింటిపైనా రాయబార కార్యాలయాల అధికారులు కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. ఈ విషయాలన్నీ విదేశాంగ మంత్రి కి తెలుసు. విదేశాంగ మంత్రి గతంలో విదేశాంగ శాఖలో కార్యదర్శిగా కూడా పనిచేశారు. వారికి అన్ని విషయాలు తెలుసు అన్నారు. విద్య, క్రీడలు, పెట్టుబడుల కోసం ఈ పర్యటన తలపెట్టాం. వచ్చే డిసెంబర్‌లో హైదరాబాద్ లో నిర్వహించే ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం పలకడానికి, ప్రతిష్టాత్మకమైన విద్యాలయాలను హైదరాబాద్ ఆహ్వానించాలని ఈ పర్యటన లక్ష్యం అని తెలిపారు.

ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, పొటెన్షియల్ పార్ట్‌నర్‌షిప్‌ల కోసం, ముఖ్యంగా విద్య, క్రీడలు, పెట్టుబడులకు సంబంధించిన పర్యటన ఉద్దేశాలను చాలా స్పష్టంగా తెలియజేశాం అని గుర్తు చేశారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో రోడ్ షోల కోసం గుజరాత్ సీఎం కి అమెరికా, కెనడా దేశాల పర్యటనకు అనుమతించి, విద్య, క్రీడా రంగంలో పెట్టుబడులకు ఆకర్షించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. పైగా ఇంగ్లండ్ దేశం వెళ్లిన తర్వాత మధ్యలో తిరస్కరించడమేంటని" ప్రశ్నించారు .

"లండన్ పర్యటనలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ లండన్, లండన్ బిజినెస్ స్కూల్ వారితో చర్చలు జరిపాం. సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. వారు కొన్ని షార్ట్ టర్మ్ కోర్సులను ప్రారంభించే విషయం పరిశీలిస్తామని చెప్పారు. త్వరలో ఒప్పందాలు చేసుకోబోతున్నాం. మన విద్యార్థులు అమెరికా, యూకేల్లోని విశ్వవిద్యాలయాల్లో చదువుకోవాలంటే కోట్ల రూపాయలు ఖర్చుచేయాల్సి వస్తోంది. విదేశీ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందించి ప్రోత్సహిస్తున్నప్పటికీ అది సరిపోవడం లేదు. కాబట్టి ఆ వర్సిటీలను ఇక్కడికి ఆహ్వానించడం ద్వారా ఉత్తమమైన విద్యను అందించడానికి వీలవుతుందని ఆలోచన చేశాం అన్నారు.

2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలన్న లక్ష్యం కోసం చేపట్టిన పర్యటనను తిరస్కరించడమంటే ఇది 4 కోట్ల ప్రజలకు జరిగిన అవమానం. ఆక్షేపనీయం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం. "డిసెంబర్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌లో పాల్గొనడానికి ఆహ్వానించాలంటే ఆయా సంస్థలు, విద్యాలయాలను నాలుగైదు నెలల ముందే ఆహ్వానాలను అందించాల్సి ఉంటుంది. వారికి తగిన సమయం ఇవ్వాల్సి ఉంటుంది. తెలంగాణ లక్ష్యాలను ఆపలేరు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం ఆహ్వానాలను అందించడానికి అధికారులను పంపించాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

## పోలీసు ప్రజావాణికి 32 ఫిర్యాదులు

సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్సై, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా?శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## ఏసీబీ వలలో స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్

నిర్మల్ సర్కిల్ (ఆదిలాబాద్) స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ కొప్కెల గోదావరి, కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సాయికృష్ణలు జ్యువెల్లర్ షాప్ నిర్వాహకుల నుంచి రూ.50 వేల లంచం తీసుకుంటుండగా ఆదిలాబాద్ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. శ్రీలక్ష్మీ ప్రసన్న జ్యువెల్లరికి సంబంధించి 2022 -23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఆడిట్ రిపోర్టులో తప్పులు ఉండడంతో వాటిని సరిదిద్దాలంటే లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానితో బాధితులు బేరసారాలకు దిగడంతో రూ.90 వేలు ఇవ్వాలని ఒకసారి రూ.80 వేలు ఇవ్వాలని మరోసారి చివరకు రూ.50 వేలు లంచంగా ఇస్తేనే ఆడిట్ రిపోర్టులు అనుకూలంగా ఇస్తామని డిమాండ్ చేశారు. బాధితుడు లక్కంశెట్టి వీరభాస్కర్ రావు ఏసీబీని ఆశ్రయించగా సోమవారం స్టేట్ ట్యాక్స్ ఆఫీస్ లో లంచం తీసుకుంటుండగా స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ గోదావరి, సీనియర్ అసిస్టెంట్ సాయికృష్ణలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరికి న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## గురువారం కోర్టులకు స్పెషల్ హాలిడే ప్రకటించిన హైకోర్టు

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గురువారం స్పెషల్ హాలిడే ప్రకటించినట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు,ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారని అన్నారు.బుధవారం ముస్లింల మిలద్ -ఉన్ -నబి పండుగ, శుక్రవారం హిందువుల పవిత్ర రాఖీ పూర్ణిమ పండుగ నేపథ్యంలో హైకోర్టు 2026 వార్షిక క్యాలండర్ లోనె సెలవు ప్రకటించారు. గురువారంస్పెషల్ హాలిడే గా డిక్లేర్ చేయడంతో వరుసగా బుధవారం, గురువారం, శుక్రవారం కోర్టులకు సెలవు రోజులు రానున్నాయి. కోర్టులు గతంలో ఆగస్టు 27 వ తేదీకి పోస్ట్ చేసిన అన్ని రకాల కేసులు 31వ తేదీన పిలవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.గురువారం స్పెషల్ హాలిడే ఇస్తున్నందున దిశంబర్ 12 వ తేదీన వర్కింగ్ డే గా విధులు నిర్వహించాల్సింది ఉంటుందని హైకోర్టు నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు వారు వివరించారు.

## సీఎం సోదరుడి ఆదేశాల మేరకు నా పై నిఘా

### డిజిపికి లేఖ రాసిన ఎంపీ అర్వింద్

హైదరాబాద్, బతుకమ్మ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీసు విభాగంలోని ఒక ఏసీపీ స్థాయి అధికారికి నాపై, నా కదలికలపై నిఘా ఉంచే బాధ్యతను అప్పగించినట్లు నాకు సమాచారం అందిందని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆరోపణలు చేసారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కు లేఖ రాశారు. దశాబ్దాలుగా నాకు మీతో పరిచయం ఉంది, మిమ్మల్ని ఎప్పుడూ సమర్థవంతమైన అధికారిగానే భావిస్తూ వచ్చాను.ఇది ఒక తీవ్రమైన ప్రాథమిక ప్రశ్నను లేవనెత్తుతోంది: తెలంగాణ పోలీస్ వ్యవస్థ రాజ్యాంగం మరియు చట్టబద్ధమైన అధికారిక క్రమానుగత విధానం (ఎష్ట్రఝఅఅ శీట ఓశీఎ-ఝఅస) ప్రకారం పనిచేస్తుందా, లేక ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆదేశాల మేరకు పనిచేస్తుందా? అని ప్రశ్నించారు.నాకు తెలిసినంతవరకు, తెలంగాణ పోలీస్ వ్యవస్థ చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉంటుంది తప్ప, ఏ రాజకీయ కుటుంబానికి కాదు అనీ లేఖ లో పేర్కొన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడి స్వయం ప్రకటనపై అభ్యంతరం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని సర్పంచ్‌లకు, అలాగే జిల్లాలోని 32 మండలాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక వ్యక్తి తానే జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. జిల్లాలోని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులందరి అభిప్రాయాలు, సమన్వయం లేకుండా స్వయంగా జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం సరైన విధానం కాదని ఆయన స్పష్టం చేశారు. 32 మండలాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులకు ఎలాంటి సమాచారం లేకుండా తీసుకున్న నిర్ణయాలకు గుర్తింపు లేదని తెలిపారు. జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మునిపల్లి సాయిరెడ్డికి జిల్లాలోని అన్ని మండలాల సర్పంచ్‌ల మద్దతు ఉందని ఫోరం ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని 300 మందికి పైగా సర్పంచ్‌లు ఆయనకు అండగా ఉన్నారని, ఫోరం అధ్యక్షుడిగా ఆయనకు తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్‌ల ఫోరం నిరంతరం పనిచేస్తోందని మునిపల్లి సాయిరెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలు, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఫోరం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా గ్రామ పంచాయతీల సమస్యలు, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఫోరం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. అదేవిధంగా జిల్లాలోని సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయ సలహాదారు పోచారం



శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు సానుకూలంగా స్పందిస్తున్నారని ఫోరం ప్రతినిధులు తెలిపారు. సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సలహాదారులు సహకరిస్తున్నారని వారు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచ్‌ల హక్కులు,వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఐక్యంగా ముందుకు సాగుతుందని మునిపల్లి సాయిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరికెల జనార్ధన్, ఉపాధ్యక్షులు చింతం ఉమారాణి సంజీవ్,?రూరల్ అధ్యక్షులు వాసు,ఇందల్వాయి అధ్యక్షులు సుదర్శన్,రావుట్ల అధ్యక్షులు భూమేశ్, ధర్పల్లి అధ్యక్షులు శ్రీను, మోపాల్ అధ్యక్షులు జలేందర్,?ఇడపల్లి అధ్యక్షులు రాజు, మోపాల్,బాల్కొండ అధ్యక్షులు మోహన్, మోస్రా అధ్యక్షులు నీలిమా సాయగౌడ్, మెండోరా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు దాదాపు 25 మంది సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా లేదా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుల సమ్మతి లేకుండా ఎవరైనా స్వయంగా జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం సరైన పద్ధతి కాదని, ఇలాంటి ప్రకటనలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మునిపల్లి సాయిరెడ్డి స్పష్టం చేశారు.

# కేసుల దర్యాప్తును శాస్త్రీయంగా సాంకేతిక పరిజ్ఞానాన్నివినియోగిస్తూ పూర్తి చేయాలి

### అటవీశాఖ సిబ్బందికి నేర పరిశోధన కేసుల దర్యాప్తుపై శిక్షణ

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : అటవీశాఖ అధికారులు, సిబ్బందికి కేసుల దర్యాప్తును శాస్త్రీయంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పూర్తి చేయాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందికి నేర పరిశోధన, కేసుల దర్యాప్తు, కోర్టు విచారణలో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన అంశాలపై సోమవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం పోలీస్ కమీషనర్ కమాండ్ కంట్రోల్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేసు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ దశ నుంచి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసే వరకు ప్రతి దశలో సత్వర చర్యలు తీసుకోవడం, నేరానికి సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం, నిందితులపై నేరం రుజువయ్యేలా పక్కా ఆధారాలను సేకరించడం వంటి అంశాలను వివరించారు. అలాగే భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), 2023లోని దర్యాప్తు, సాక్షుల విచారణ, శోధనలు, కేసులను మేజిస్ట్రేట్‌కు పంపడం,దర్యాప్తు పూర్తయిన అనంతరం నివేదిక సమర్పించడం వంటి నిబంధనలను సమర్థవంతంగా అమలు చేసే విధానాలపై శిక్షణ ఇచ్చారు. బిఎన్ఎస్ఎస్ దర్యాప్తుకు సంబంధించిన సెక్షన్లు 176 నుంచి 193 వరకు, అలాగే సమన్లు,?వారెంట్ల అమలుకు సంబంధించిన





నిబంధనలు పొందుపరచబడ్డాయి. సాంకేతిక, శాస్త్రీయ ఆధారాల ప్రాధాన్యతపై కూడా ప్రత్యేకంగా వివరించారు. నేర స్థలంలో లభించే భౌతిక ఆధారాలు, డిజిటల్ ఆధారాలు, ఫోటోలు, వీడియోలు, సీసీటీవీ ఫుటేజీ తదితరాలను నిబంధనల ప్రకారం సేకరించి వాటి సమగ్రతను కాపాడుతూ కేసు దర్యాప్తులో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేరానికి సంబంధించిన వస్తువులు, నమూనాలను, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ ఎల్)కు నిబంధనల ప్రకారం సురక్షితంగా పంపించడం, సరైన ప్యాకింగ్, లేబులింగ్,సీల్ ,డాక్యుమెంటేషన్, చైన్ ఆఫ్ కస్టడీ వంటి అంశాల్లో జాగ్రత్తలు పాటించడం ద్వారా కోర్టులో సాక్ష్యాల విలువను కాపాడుకోవాలని వివరించారు. అదేవిధంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో సాక్షులకు సమన్లు, నిందితులకు వారెంట్లు సకాలంలో అమలు చేయడం, వాటి అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేయడం, కోర్టు విచారణకు అవసరమైన సాక్షులను సమయానికి హాజరుపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కేసు నమోదు చేయడం మాత్రమే కాకుండా, నేరం కోర్టులో నిరూపితమై నిందితుడికి చట్ట ప్రకారం శిక్ష పడే విధంగా దర్యాప్తు నాణ్యతను పెంచుకోవడం ప్రతి దర్యాప్తు అధికారికి ప్రధాన లక్ష్యం కావాలని సీపీ సూచించారు. అటవీ నేరాలకు సంబంధించిన కేసుల్లో పోలీస్, అటవీశాఖల మధ్య సమన్వయం, శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, న్యాయపరమైన ప్రక్రియలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా కేసుల దర్యాప్తు మరింత పటిష్టంగా వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జిషీట్ దాఖలు, సాక్ష్యాల సేకరణ, ఎఫ్ఎస్ఎల్?నివేదికలు, కోర్టు ప్రక్రియలు, సమన్లు, వారెంట్ల అమలు తదితర అంశాలపై అటవీశాఖ సిబ్బందికి ప్రాయోగిక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఆర్.బి ఏసీపి గురు నాయుడు, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్. అంజయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, మల్లేశం, ఎస్. ఐ జె. వరప్రసాద్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్స్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగర ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగర కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం చేశారు. ఈ సం దర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్ మోహన్ రావు మాట్లాడుతూ రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల, డ్రైనేజీ రోడ్లపై ప్రవహించి పారిశుధ్య సమ స్యలు ఏర్పడుతున్నాయని, దోమలు, వీధి కుక్కల బెడద వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతు న్నారని, రోడ్లపై పశువులను వదలడం వల్ల, ఫూట్ పాత్ లను ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలను పరిష్కారించాలని కోరారు. డ్రింకింగ్ వాటర్ నాణ్యతను పెంచి సప్లయ్‌చేయాలని,అన్ని ఏరియాల్లోకి ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిం చాలని, రోడ్లపై వేసిన చెత్తను వెంట ది వెంట ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆఫీస్ లో ఫిర్యాదుల వ్యవస్థను పటిష్టం చేసి గడువులోగా సమస్యను పరిష్కారం చేయాలని, పార్క్ లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల నుండి పన్నులు వసూళ్లు చేస్తున్న అధికారులు ప్రతినిత్యం నిజామాబాద్ నగర ప్రజలుఎదు ర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కారం చేయడంలో ముందుండాలని అన్నారు. ఈ విషయమై నగర కార్పొరేషన్



కమిషనర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్, కరిపే రవీందర్,క్యాతం జగన్ మోహన్, డి. సత్యానంద్, నారాయణ, నాగేశ్వర్ రావు, రాధా కిషన్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 103 ఫిర్యాదులు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన భవనం నిర్మించాలని పీడీఎస్ యు వినతి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలోని ఖిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీడీఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి. నసీర్, ఆర్. వినోద్ కుమార్ లు మాట్లాడుతూ కళాశాల భవనం పూర్తిగా పాతబడిపోయి, పైకప్పు నుంచి వర్షపు నీరు లోపలికి వస్తుండటంతో విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కళాశాలలో కనీస మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేయడం కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఖిల్లా జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. కళాశాలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి, విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించాలని కోరారు. ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని లేని పక్షంలో పీడీఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిరీష, అంకిత, లక్ష్మి పాల్గొన్నారు.

# డీజిల్ దొంగలను అరెస్ట్ చేసిన భిక్కనూరు పోలీసులు

### 80 లీటర్ల డీజిల్ స్వాధీనంలి

బతుకమ్మ,బిక్కనూరు:భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామ శివారులోని నరసింహ స్టోన్ క్రషర్‌లోని హిటాచీ ఎక్స్కవేటర్ల నుండి 80 లీటర్ల డీజిల్ దొంగిలించిన కేసులోనేనావత్ రాజేందర్, నేనావత్ రాజులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. భిక్కనూరు టోల్ ప్లాజావద్ద సోమవారంవాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ విషయం బయటపడింది. నిందితుల వద్ద నుండి 80 లీటర్ల డీజిల్, రెండు క్యాన్లు, ఇనుప రాడ్, పైపు, రెండు బైకులు, రెండు ఫోన్లు స్వాధీ నం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాత్రివేళలో పెట్రోలింగ్ మరియు వాహన తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని ఎస్ఐ తెలిపారు.



## కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా రంజిత్ రెడ్డి



కామారెడ్డి, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారుల సంఘం తోలి కార్యవర్గంను ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడుగా కె. రంజిత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి. సంతోష్ కుమార్, పి.ఎన్. సాయి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి గా తులా శ్రీధర్, సంయుక్త కార్యదర్శి కె. మధుకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, కోశాధికారి ఎస్. సాయిలు తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు జిల్లా ఎస్పీ ఎం. రాజేశ్ చంద్ర ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ అధికారుల సంక్షేమం, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పనిచేయాలని, శాఖలో ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

## ఆటో సమ్మె తాత్కాలికంగా విరమణ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఆటో కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆటో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు యూటీయూసీ అనుబంధ శ్రామిక్ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కటారి రాములు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆటో కార్మికుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జేఏసీ నాయకుల సమావేశం జరిగిందన్నారు. ఆ సమావేశంలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అన్ని న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను గౌరవిస్తూ ఆటో కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం ప్రకటించిన సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు వెల్లడించారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిర్దిష్ట కాలవ్యవధిలో కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించినా లేదా సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగినా రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులను మరోసారి సమీకరించి మరింత ఉధృతంగా ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని కటారి రాములు హెచ్చరించారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## పాఠశాలలో విద్యార్థినీలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి...

### మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన బీఆర్ఎస్ నాయకులు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, కొంత మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని పలు వార్తాపత్రికల్లో కథనాలు రావడంతో, మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు కూడా ఇచ్చామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థినీలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దౌర్ సాయిలు, సిరిగిరి శేఖర్, పార్వతి ప్రవీణ్, శివ, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో టిఆర్ఎస్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ





బోధన్, బతుకమ్మ:ఈనెల 31 న నిజామాబాద్ లోని పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో జరిగే టీఆర్ఎస్ పాంచజన్య సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు నవీన్ ఆచారి కోరారు. సోమవారం టిఆర్ఎస్ పాంచజన్య సభకు సంబంధించిన పోస్టర్ ను టీఆర్ఎస్ నాయకులు బోధన్ లోని అంబేద్కర్ చౌరస్తా లో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి మాట్లాడుతూ నిజామాబాద్ లోని కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే ఈ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీ తీసుకున్న 5 లక్ష్యాలను కవిత వివరిస్తారు అన్నారు. పార్టీ సిద్ధాంతాలను పల్లె పల్లెకు చేరువ చేయాలని కవిత ఈ సభ ద్వారా పిలుపునివ్వనున్నారు. తెలంగాణ రక్షణ సేన- టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు టిఆర్ఎస్ పార్టీ చీఫ్ మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి, బహిరంగ సభ పరిశీలకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచి పార్టీ సిద్ధాంతాలను వివరించిన చూడాలని శ్రేణులకు సూచించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు రానున్న కవితకు పెద్ద ఎత్తున సభ విజయవంతం చేసి ఘన స్వాగతం పలకాలని ఆయన తెలిపారు. బోధన్ లో జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో టిఆర్ఎస్ నాయకులు రజాక్, ప్రవీణ్ కుమార్, అవంతి కుమార్, తెలంగాణ శంకర్, శేఖర్ రాజ్, జాదవ్ రాజ్, రాఘవేందర్ యాదవ్, శంకర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పంధన









ఎల్లారెడ్డి, బతుకమ్మ:ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో, మదన్ మోహన్ ట్రస్ట్ మెగా జాబ్ మేళా--2026 ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. సోమవారం జరిగింది మెగా జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 7,000కు పైగా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఉదయం ఎమ్మెల్యే మధన్ మోహన్ జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ మెగా జాబ్ మేళాకు యువత నుంచి ప్రారంభం నుంచే అపూర్వ స్పందన లభిస్తోందని అన్నారు ఇప్పటికే 7,000 మందికి పైగా యువతీ యువకులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ఈ జాబ్ మేళాపై యువతలో ఉన్న ఆసక్తి, నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఒకే వేదికపై ప్రముఖ కంపెనీలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారుఋ

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక...




ఇందల్వాయి ఆగస్టు 24 బతుకమ్మ:గత శనివారం ఆర్మూర్ లోని విపివస్ పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారని ఇందల్వాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి తెలిపారు, ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి 1) నాగచైతన్య. 2).ఈశ్వర్.3). గౌతం. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28, 29, 30 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి సోమవారం పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి . గోపి. శ్యామల కుమారి. శైలజ తదితరులు అభినందించారు,




# చిరుతను చంపి విక్రయాలకు స్కెచ్

### గుట్టురట్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు..



భద్రాది కొత్తగూడెం, బతుకమ్మ :భద్రాదికొత్తగూడెం జిల్లాలో చింతూరు మండలం గమ్మలకొట్టు అటవీ ప్రాంతంలో చిరుతను చంపి దాని చర్మం, గోర్లను అమ్మేందుకు యత్నిస్తున్న గ్యాంగ్ గుట్టును టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. భద్రాదికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం టాస్క్ ఫోర్స్, బూర్గంపాడు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా చిరుత చర్మం, గోర్లను విక్రయించేందుకు యత్నించిన నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. చింతూరు మండలం గమ్మలకొట్టు అటవీ ప్రాంతంలో గుంటలో పడి ఉన్న చిరుతను చంపి చర్మం,గోర్లు తొలగించారని తెలిపారు. నిందితుల నుంచి చిరుతపులి చర్మం, 17 చిరుత గోర్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.అటవీ జంతువులను వేటాడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.

## కౌలాస్ నాలా ఒక గేటు ఎత్తివేత

### 510 క్యూసెక్కుల నీటి విడుదల

### కాలువల ద్వారా మరో 80 క్యూసెక్కులు

జుక్కల్, బతుకమ్మ : జుక్కల్ మండలం సాగర్‌గాం వద్ద ఉన్న కౌలాస్ నాలా ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో సోమవారం ఉదయం ప్రాజెక్టులోకి పెద్దఎత్తున వరద ప్రవాహం నమోదైంది. దీంతో అధికారులు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి వరద వాగు ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఏఈఈ సుకుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ప్రాజెక్టులోకి 890 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ఒక గేటు ఎత్తి 510 క్యూసెక్కుల నీటిని వరద వాగు ద్వారా విడుదల చేయడంతో పాటు??వ్యవసాయ ఆధారిత కాలువ ద్వారా మరో 80 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 590 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 458 మీటర్లు, 1.237 టీఎంసీలు కాగా ప్రస్తుతం 457.83 మీటర్ల మేర నీటిమట్టాన్ని నిలకడగా ఉంచుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా ఆకస్మికంగా వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున వరద కాలువ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారులు సూచించారు.

# అనుమతి పేరుతో అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా..

**బస్టాండుకు అనుకొని దందా నడుస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పోలీసులు.. సిబ్బంది చేతివాటం ఉన్నతాధికారులకు సమాచారం శూన్యం**






ఇందల్వాయి ఆగస్టు 24 బతుకమ్మ :ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని వాటి పేరుతో అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా నడుస్తున్న పట్టించుకున్న నాథుడు కరువయ్యారు, యదేచ్ఛగా మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం పక్కనే అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విధి నిర్వహణలో ఉన్నటువంటి పోలీసులు, అటవిశాఖ కు చెందిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, గరీబులు ఇల్లు నిర్మించుకునేందుకు ఒక ట్రిప్ ఇసుక తెచ్చుకుంటేనే పట్టుకునే అధికారులు పదుల సంఖ్యలో ఇసుకను అక్రమంగా రవాణా చేసి బస్టాండ్ సమీపంలో డంప్ చేసినప్పటికీ కనీసం స్పందించకపోవడంపై మండల కేంద్రానికి చెందిన పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం మంజూరు చేసిన సిమెంట్ రోడ్డు కోసం ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని తెలిసినప్పటికీ అధికారులు ప్రభుత్వానికి రావలసిన డిడిలు అంటే ఆదాయం రాకుండా అడ్డుకుంటున్నారని పలువురు మండలానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు, ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని విమర్శలు చేస్తున్నారు, స్వలాభం కోసం ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొట్టడం సిగ్గుచేటు అంటున్నారు, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదులు....

**- ఎంపిడిఓ బాల గంగాధర్...**




రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రెండవ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదులు అందినట్లు ఎంపిడిఓ బాల గంగాధర్ తెలిపారు. ఇందులో ఇందిరమ్మ ఇల్లు గురించి -1, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం గురించి - 1, డ్రైనేజీ గురించి -1, పంచాయతీ రాజ్ గురించి -1 ఫిర్యాదులు అందినట్లు ఎంపిడిఓ వెల్లడించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ సూచించారు.




# నేడు నిజామాబాద్‌లో గవర్నర్ పర్యటన

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ**

నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : రాష్ట్ర గవర్నర్ సి.శివ్ ప్రతాప్ శుక్లా మంగళవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 10.20 గంటల సమయంలో నిజామాబాద్ కు చేరుకోనున్నారు. రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గవర్నర్ కు స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన బందోబస్తు మధ్యన కాన్వాయ్ ద్వారా ఉదయం 11.00 గంటలకు భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని, నషా ముక్త్ భారత్ అభియాన్ (యాంటీ డ్రగ్స్ అవగాహన) కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలో సునహరీ మిట్టీ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పసుపు రైతులతో భేటీ అవుతారు. కార్యక్రమం ముగిసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్-ధర్మారం శివారులోని పీహెచ్ఆర్ కన్వెన్షన్ లో అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో గవర్నర్ పాల్గొనున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ పర్యటించనున్న ప్రతీ చోట పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు సమావేశమై గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ప్రొటోకాల్ ను పాటిస్తూ గవర్నర్ పర్యటనకు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, మెడికల్ టీం, 108, 104, ప్రత్యేక డాక్టర్ల బృందంను అందుబాటులో ఉంచాలని, వేదిక, సీటింగ్ ను సరి చూసుకోవాలని, తాగునీరు, శానిటేషన్ పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులకు బాధ్యతలు పురమాయించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, గవర్నర్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే గవర్నర్ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు అనుమతిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డకు దక్కిన గౌరవం



తెలంగాణ రాష్ట్రం నుంచి గురజాల నర్సారెడ్డి కి అవార్డ్ అందజేత
భూమిని నమ్ముకొని, కష్టాన్ని ఆయుధంగా మార్చుకొని, సృజనాత్మకతతో అనేక రైతులకు ఆదర్శప్రాయుడిగా నిలుస్తూ, వ్యవసాయంలో నూతన వోరవడితో తనదైన శైలిలో ప్రత్యేకంగా పంటలు పండిస్తున్న శెట్ పల్లీ రైతు బిడ్డ గురజాల నర్సారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. భారతదేశంలో రాష్ట్రం నుంచి ఒక రైతు చొప్పున ఎంపిక చేయగా తెలంగాణ రాష్ట్రం నుంచి గురిజాల నరసారెడ్డి ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్ట్ ఫార్మర్ వఙజూశ్రీఖఊఅ (ఎక్స్లెన్) అవార్డును వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిపి రాధాకృష్ణన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. వేదికపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో తీసుకోవడం జరిగింది. అనంతరం నర్సారెడ్డి మాట్లాడుతూ అవార్డు తీసుకోవడం సంతోషకరమైన విషయమని నూతన ఉత్సాహంతో నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు బిడ్డకు అవార్డు రావడంతో సోమవారం మోర్తాడ్ మండలంలోని శెట్ పల్లీ గ్రామంలో మిఠాయిలు పంచి, బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు.

# పీడీఎస్ యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : సెప్టెంబర్ 1, 2వ తేదిల్లో నల్గొండలో జరిగే పి.డీ.ఎస్.యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్ లు అన్నారు. పీడీఎస్ యూ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో న్యూ అంబేద్కర్ భవన్ వద్ద కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవీయ విలువలు పడిపోయి సంక్షోభంలో ఉందని, విద్యార్థులకు సామాజిక స్పృహ లేకపోవడం వల్ల అశ్లీల సాహిత్యం, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటై ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. మరోవైపు పాలకుల విద్యారంగ వ్యతిరేక విధానాలతోని విద్య సరుకుగా మారుతుంది అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి నేడు లేదన్నారు. లక్షల రూపాయలు చెల్లిస్తేనే చదువు దొరికే దుస్థితి నేడు నెలకొంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా కార్పొరేటీకరణకు పాల్పడుతుందన్నారు. పేపర్ లీకేజీ అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలో విద్యార్థులు విరోచిత పోరాటం వల్లనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు వెల్లువ లాగా వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ న్స స్కాలర్షిప్ లను విడుదల చేయలేదన్నారు. పాఠశాలల మూసివేతకు గురి చేస్తూ తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు పోరాడుతుంటే కనీసం స్పందించకుండా పోలీసులను పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సామాజిక స్పృహ అందించడానికి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని కోరారు. పి.డీ.ఎస్.యూ నాయకులు మహేష్, నితిన్, దినకర్, వినయ్, నాగరాజు, సాయి, మనోజ్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు బాధ్యతలు స్వీకరణ



జుక్కల్, బతుకమ్మ : తెలంగాణ శాసనసభలో మైనారిటీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు బాధ్యతలు స్వీకరించారు. మైనారిటీల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు వారి సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తోట లక్ష్మీకాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని తోట లక్ష్మీకాంతారావు శుభాకాంక్షలు తెలిపారు.

## వేములవాడలో రూ.7.55 కోట్ల సియంఆర్ స్కామ్

### ఇద్దరు రైస్ మిల్లర్‌ల అరెస్ట్

### పరారీలో మరో ముగ్గురు మిల్లర్లు



రాజన్న సిరిసిల్లా, బతుకమ్మ:రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సిఎంఆర్) కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించి రూ.7.55 కోట్లు ఎగ్గొట్టిన కేసులో ఇద్దరు రైస్ మిల్లర్లను వేములవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ (౧+టాజూజూ) రాజన్న సిరిసిల్ల జిల్లా విభాగం, ఖరీఫ్ 2021-22 నుండి ఖరీఫ్ 2024-25 వరకు 5 సీజన్లకు సంబంధించి 8,447.138 మెట్రిక్ టన్నుల వడ్లను వేములవాడ మండలం కోనాయిపల్లిలోని వీ/ం అంజనేయ ట్రేడర్స్ ఏ కన్యకా పరమేశ్వరి రైస్ మిల్ కు అప్పగించింది.ఒప్పందం ప్రకారం మిల్లు నిర్వాహకులు 5,659.582 మీం జవీ= బియ్యాన్ని ప్రభుత్వ గోడౌన్లకు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 3,167.605 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారు. 2,491.977 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించారు. పెండింగ్ పై 25% పెనాల్టీతో కలిపి 3,114.972 మెట్రిక్ టన్నులు ఇవ్వాల్సి ఉండగా, అందులో కూడా 879.131 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చి, ఇంకా 2,235.841 మెట్రిక్ టన్నుల బియ్యంను బకాయి పెట్టారు. దీని విలువ సుమారు రూ. 7,55,71,688 కావడంతో సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.గోపాల్ ఫిర్యాదుతో వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో నిందితులుగా ఉన్న 5 మందిలో మిల్లర్ లు ఎ 1 చేపూరి అంజయ్య (సిరిసిల్ల), ఎ 5 లోపెల్లి వెంకటేశ్వర్ రావు (సిరిసిల్ల) లను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచి రిమాండ్ కు తరలించానట్లు తెలిపారు. ఆచం సంతోష్, దొంతుల గణేష్, చేపూరి మధుకర్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని డిఎస్పీ తెలిపారు.

### భూ వివాదంలో తాండాలో

## ఐదు కుటుంబాల బహిష్కరణ



కామారెడ్డి, బతుకమ్మ:కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గోకుల్ 2వ తాండలో భూ వివాదం నేపథ్యంలో ఐదు కుటుంబాలను కుల బహిష్కరణ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మాలోత్ బాల్ సింగ్, సేవే రామ్, బావ్య, తారాచంద్, బాలు కుటుంబాలకు చెందిన వ్యవసాయ భూమి వద్ద సుమారు 15 ఏళ్ల క్రితం బోరు, రోడ్డు విషయంలో వివాదం తలెత్తిందనీ చెబుతున్నారు. ఆ భూమిలో తండావాసులు కమిటీ బోరు ఏర్పాటు చేశారని.. అనంతరం అదే బోరును సాకుగా చూపుతూ తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయించడంతో తమపై తండా పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసి కుల బహిష్కరణ చేశారని వాపోతున్నారు.శీతల్, తీజ్ పండుగల సందర్భంగా కూడా తమను గుడి వద్దకు రానివ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు.. ఈ ఐదు కుటుంబాలతో ఎవరైనా మాట్లాడితే 50 వేల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించినట్లు ఆరోపిస్తున్నారు. తిరిగి కులంలో చేర్చుకోవాలంటే ఒక్కో కుటుంబం లక్ష రూపాయల చొప్పున మొత్తం ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని తండా పెద్దలు డిమాండ్ చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. భూ వివాదం పేరుతో తమ కుటుంబాలను సామాజికంగా వెలివేయడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఐదు కుటుంబాలు.. అధికారులు వెంటనే చొరవ తీసుకోని విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## సిపిఎం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం

### సంతాప సమావేశంలో వక్తలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం నాయకులు అన్నారు. మల్లారెడ్డి అనారోగ్యంతో సోమవారం నిమ్స్ హాస్పటల్ లో ప్రాణాలు కోల్పోగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ సారంపల్లి మల్లారెడ్డి ప్రాథమిక విద్యనే చదివినప్పటికీ వ్యవసాయ రంగంలో, నీటిపారుదల రంగంలో అశేషమైన పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఆయా నదులు, సముద్ర జలాలు, భూగర్భ జలాలపై సంపూర్ణ అవగాహనతో రైతాంగం కావలసిన నీటిపారుదల అంశం పైన సంపూర్ణ విషయాలను వివరించేవారని వ్యవసాయ రంగంతో?పాటు నీటిపారుదల రంగం పైన అనేక పుస్తకాలు రాశారని, ఒక ఇంజనీర్ లాగా సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారన్నారు. ఆయన మరణం పార్టీ ఉద్యమానికి తీవ్ర నష్టమని తెలిపారు. అనేక రైతాంగ ఉద్యమాలతో పాటు పార్టీలో కీలకమైన పాత్రను పోషించారని తెలిపారు. ఆయన చివరి వరకు ఆదర్శవంతమైన జీవితాన్ని కమ్యూనిస్టు ప్రమాణాలను పాటించారని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వెంకట్రాములతో పాటు రామ్మోహన్ రావు, సురేష్, అనిత, నర్సింలు, విగ్నేష్, అనసూయమ్మ, అబ్దుల్, శంషాద్దీన్, అంజయ్య, మాధవి తదితరులు పాల్గొని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఘన్ పూర్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

### ప్రజావాణిలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయినాధ్ ఫిర్యాదు



డిచ్ పల్లి, బతుకమ్మ:డిచ్ పల్లి మండలంలోని ఘన్పూర్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయినాధ్ మండల ప్రజావాణిలో తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. గన్ పూర్ గ్రామంలో కరెంటు కోతలు చాలా ఉన్నాయి.గన్ పూర్ గ్రామానికి, డిచిపల్లి రైల్వే స్టేషన్ ,పోలీస్ క్యాంపునకు సబ్ స్టేషన్ ఒక్కటే ఉండడం వల్ల డిచిపల్లి ఆర్ఎస్ లో ప్రాబ్లం వచ్చిన, పోలీస్ క్యాంప్ లో ప్రాబ్లమ్ వచ్చిన గన్ పూర్ గ్రామంలో కరెంటు తీసివేయడం జరుగుతుందని తెలిపారు..రాత్రి వేళల్లో 3:00నుంచి 4:00 కరెంటు పోతుంది. దీనివల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. గన్ పూర్ గ్రామ పరిధిలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉంది.అందులో డయాలసిస్ సెంటర్ కూడా ఉంది. డిగ్రీ అండ్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి . తహసీల్దార్, విద్యా వనరుల కేంద్రం, మండల పరిషత్ ,అగ్రికల్చర్, మానవతా సదన్, సెట్విన్, వెలుగు, టిటిడిసి, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఉంది. కావున డయాలసిస్ చేసే క్రమంలో కరెంటు పోయినట్లయితే పేషెంట్ కు తీవ్ర ఇబ్బందులు జరిగే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లు ఉన్నప్పుడు రాత్రివేళలో కరెంటు పోతే మూడు నుంచి నాలుగు గంటల దాకా రావడం లేదు దీనివల్ల అనేక ఇబ్బందులు జరిగినాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మా ఘనపూర్ గ్రామానికి ప్రత్యేకంగా కొత్తగా సబ్స్టేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం దాసు, ఇమ్రాన్,బండి ప్రమోద్, అన్వర్,బాబా తదితరులు పాల్గొన్నారు

## వనమహోత్సవానికి బాన్సువాడ ప్రజలకు ఆహ్వానం.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు మొక్కలు నాటే కార్యక్రమం.





బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25న వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గోవు గంగాధర్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ పురపాలక సంఘ చైర్పర్సన్ కాసుల విజయ బాలరాజు, వైస్ చైర్‌పర్సన్ రేష్మా బేగం ఎజాజ్, పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు.పర్యావరణ పరిరక్షణ, పట్టణంలో పచ్చదనం పెంపొందించడం, మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమనికి బాన్సువాడ పట్టణ ప్రజలు, యువత, విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని పురపాలక సంఘం అధికారులు విజ్ఞప్తి చేశారు.

## 27న ఉద్యోగ జేఏసీ మహాధర్నాకు అనుమతి ఇవ్వండి

### అదనపు కలెక్టర్, ఏసీపీలకు నాయకుల వినతి



నిజామాబాద్ సిటి, బతుకమ్మ: ఈ నెల 27న రాష్ట్ర ఉద్యోగ జేఏసి ప్రకటించిన మహాధర్నాకు అనుమతి ఇవ్వాలని అదనపు కలెక్టర్ భుజంగరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రకాష్ లకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ కోరారు. సోమవారం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యా యుల, కార్మిక, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి కార్యనిర్వాహక సమావేశం (18-08-2026)లో తీసుకున్న తీర్మానాల మేరకు, రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నేతికుంట శేఖర్, ధర్మేందర్, నేరెళ్ల శ్రీనివాస్, రాజారాం, పండరినాథ్, గంగా కిషన్, పోల శ్రీనివాస్, నిరంజన్ గౌడ్, శివకుమార్ గౌడ్, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, మారుతి, అశ్విన్ కుమార్, బీరేందర్ సింగ్, సునీల్, స్వామి, చైతన్య, ప్రసాద్, సలహాదారులు వనమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తాం..

### ఇందల్వాయి తాసిల్దార్ బాలయ్య వెల్లడి

ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఇటీవల వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం మల్లాపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు మోకా పంచనామా నిర్వహించగా 28 గుంటలకు గాను సుమారు 15 నిమిషాలు సమయం పట్టిందని ఇందల్వాయి తాసిల్దార్ బాలయ్య వెల్లడించారు, ఈ మేరకు సోమవారం మల్లాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 233లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించగా తాసిల్దార్ బాలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ప్రభుత్వ ఆదేశాల



మేరకు ప్రతి సర్వే నెంబర్ను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలు లేకుండా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు, అందుకు అనుగుణంగా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో



సర్పంచ్ దర్శనం, గిర్దవార్ ప్రవీణ్, సర్వేయర్ సుప్రియ, లైసెన్స్ సర్వేయర్లు పవన్, నితీష్ తదితరులు పాల్గొన్నారు



# ఎన్నారై సంక్షేమానికి ఫిలిప్పీన్స్ మోడల్‌ను తెలంగాణలో అమలు చేస్తాం

## మీడియా సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ:విదేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ ప్రవాసులు, వలస కార్మికుల సంక్షేమానికి మరింత పటిష్టమైన విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఫిలిప్పీన్స్ ప్రభుత్వం తమ దేశ పౌరుల కోసం అమలు చేస్తున్న వలస సంక్షేమ విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలోనూ అనుసరించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎన్నికలకు ముందే పీసీసీ అధ్యక్షుడి నేతృత్వంలో ఎన్నారై పాలసీ తీసుకురావడంతో పాటు గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు భూపతి రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నారై అడ్వైజరీ బోర్డును ఏర్పాటు చేసిందని, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి వినోద్ కుమార్ చైర్మన్‌గా, మంద భీంరెడ్డి వైస్ చైర్మన్‌గా, విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు తాను, మరో 11 మంది నిపుణులతో కమిటీ పనిచేస్తోందని వివరించారు.ఎన్నారై సంక్షేమానికి అవసరమైన చర్యలపై అధ్యయనం చేసేందుకు గత మే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన కమిటీ, ఆగస్టు 17 నుంచి 21 వరకు ఫిలిప్పీ న్ లో పర్యటించిందన్నారు. ఫిలిప్పీన్స్‌కు గల్ఫ్ దేశాలతో సంబంధం ఏమిటని కొందరు ప్రశ్నించినప్పటికీ,



ఆ దేశ ప్రజలు పెద్ద సంఖ్యలో ఇతర దేశాలకు వలస వెళ్తున్నందున, వారి సంక్షేమం కోసం ఫిలిప్పీన్స్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించడమే పర్యటన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌లో స్కిల్డ్, నాన్-స్కిల్డ్ రంగాల్లో పెద్ద సంఖ్యలో వలసదారులు ఉన్నారనీ, 1990 నుంచే అక్కడ వలస కార్మికుల కోసం సమగ్ర చట్టాలు, విధానాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. పర్యటనలో ఉన్నతాధికారులు, భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు, ఫిలిప్పీన్ లేబర్ మైగ్రేషన్, సెంటర్ ఫర్ మైగ్రెంట్, బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్, బీడబ్ల్యూఐ గ్లోబల్ తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు.ఫిలిప్పీన్స్ మోడల్‌లో విదేశాలకు వెళ్లే వారికి మూడు దశల్లో రక్షణ కల్పిస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. మొదటగా విదేశాలకు వెళ్లే ముందు ప్రీ-మైగ్రేషన్, ప్రీ-డిపార్చర్ శిక్షణ ఇచ్చి అవసరమైన నైపుణ్యాలు, అవగాహన కల్పిస్తారని చెప్పారు. రెండో దశలో విదేశాల్లోని సంబంధిత సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని వేతనాలు, రవాణా, ఇతర ప్రయోజనాలపై రక్షణ కల్పిస్తారని తెలిపారు.

మూడో దశలో వివిధ దేశాల్లో ఎన్నారై సెల్‌లను ఏర్పాటు చేసి వలసదారులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తారని వివరించారు. ఎంబసీలలో లీగల్ అడ్వైజరీ సెల్‌లు ఏర్పాటు చేయడం, అనివార్య కారణాలతో స్వదేశానికి తిరిగి వచ్చిన వారికి పునరావాసం కల్పించడం, తిరిగి ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి విధానాలు కూడా ఫిలిప్పీన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ఫిఫా ఖతర్ దోహా క్రీడల సమయంలో వలస కార్మికుల హక్కులు, సమాన వేతనాల కోసం జరిగిన పోరాటాన్ని కూడా ఈ సందర్భంగా ఉదాహరణగా ప్రస్తావించారు.వలసదారుల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని వారి సంక్షేమానికి వినియోగించే విధానాన్ని కూడా అధ్యయనం చేసినట్లు భూపతి రెడ్డి తెలిపారు. ఫిలిప్పీన్స్‌లో అమలవుతున్న విధానాలను తెలంగాణ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించి అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కుటుంబాలను, స్వదేశాన్ని వదిలి విదేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భూపతి రెడ్డి అన్నారు. ఫిలిప్పీన్స్ తరహాలో ముందస్తు శిక్షణ నుంచి విదేశీ ఉపాధి, అక్కడి భద్రత, చట్టపరమైన సహాయం, తిరిగి వచ్చిన తర్వాత పునరావాసం వరకు సమగ్ర విధానాన్ని రూపొందించి అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుడి దోమ ముప్పు పై రైతులకు వ్యవసాయ విద్యార్థినుల అవగాహన....

### – వరి పంట రక్షణకు సూచనలు...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : సుడి దోమ ముప్పు పై, వరి పంట రక్షణకు రుద్రూర్ వరి పరిశోధన కేంద్రం వ్యవసాయ విద్యార్థినీలు రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. సుడి దోమలు రెండు రకాలుగా ఉంటాయని, ఒకటి పెద్ద రెక్కల దోమ, రెండోది చిన్న రెక్కల దోమ వరిని చిన్నరెక్కల దోమ ఆశించి నష్టం కలుగజేస్తుందని అన్నారు. గోధుమ రంగులో ఉండే సుడి దోమలు గుంపులు గుంపులుగా నీటి పైభాగంలో దుబ్బులపై ఉంటాయి. ఇవి దుబ్బుల నుంచి రసాన్ని పీల్చడంతో ఆకులతో పాటు మొక్కలు పసుపు రంగులోకి మారి క్రమేణా సుడులు, సుడులుగా ఎండిపోతాయి. దోమలు రసం పీల్చేటప్పుడు విషపూరిత లాలాజలాన్ని మొక్క పోషక కణజాలంలోకి ప్రవేశపెడతాయని సూచించారు. దీంతో పోషక కణజాలాన్ని మూసేస్తాయి. మొక్క నుంచి రసం పీల్చడంతో కొంత ధాన్యం గింజలు పొల్లు, తాలుగా మారుతాయి. పొట్ట సమయంలో రసం పీల్చి 100 శాతం నష్టం కలిగిస్తాయి. పంట లేత దశలో దోమ ఆశించినా దీని ఉధృతి పంట 40 రోజుల నుంచి ఎక్కువవుతుంది. పంట దశ, దోమల సంఖ్యను బట్టి నష్టంలో వ్యత్యాసం ఉంటుందన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే పంటలకు దోమపోటు ముప్పు తప్పుతుందన్నారు. ప్రస్తుతం వరి పంటలో రెండున్నర మీటర్లకు పాయలు ఏర్పాటు చేసుకోవాలి. దీంతో సూర్యరశ్మీ, గాలి ధారాళంగా వస్తే దోమపోటు ఆశించే ప్రమాదం తక్కువగా ఉంటుందని తెలిపారు.



# రాత్రిపూట ఇంటిలోకి ప్రవేశించి, దొంగతనం చేసిన ఒకరికి జైలుశిక్ష

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ ఇంటిలో ఎవరులేని సమయంలో అర్ధరాత్రి ఇంటి తాళాలు పగులగొట్టి అక్రమంగా ఇంటిలోకి ప్రవేశించి, దొంగతనం చేసిన దాసరి అనిల్ కు రెండు నేరాలలో రెండు సంవత్సరాల చొప్పున జైలుశిక్షలు విధిస్తూ ఆర్మూర్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సరళ రాణి సోమవారం తీర్పు చెప్పారని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు. ఆర్మూర్ పట్టణంలోని రామ్ నగర్ లో నివాడుముండే బొంకూరి శ్రీధర్ తన భార్య కమల కుమారి ఆరోగ్యం బాగా లేనందున నిజామాబాద్ నగరంలోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో 2025,23 దిశంబర్ న చేర్పించారు.వారు ఆసుపత్రిలోనే ఉండటం మూలంగా ఇంటికి తిరిగి రాలేదు. ఇంటి యాజమాని చారి 30 వ తేదీన శ్రీధర్ కు కిరాయికి ఇచ్చిన పోర్షన్ ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం చూసి సమాచారం ఇచ్చాడు. ఇంటికి వచ్చిన శ్రీధర్ ఇంటిలోపల ఇంటి వస్తువులు చిందరవందరగా పడి ఉండటం బీరువా పగులగొట్టి అందులో దాచిన బంగారు, వెండి ఆభరణాలు దాదాపు లక్ష రూపాయల విలువ గలవి దొంగతనంకు గురిఅయినట్లు బావించి ఆర్మూర్ పట్టణ పోలీసులకు పిర్యాదు చేశారు. నేర విచారణ చేసిన పోలీసులు నేరానికి పాల్పడింది రామ్ నగర్ కు చెందిన దాసరి అనిల్ గా గుర్తించి అరెస్ట్ చేసి నేరం ఒప్పుకోలు పంచానామా,ఇతర సాక్ష్యాలతో కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. నేర న్యాయ విచారణలో భాగంగా బాధితుడైన శ్రీధర్, అతని భార్య కమల కుమారి, ఇతర సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన కోర్టు ప్రాసిక్యూషన్, ముద్దాయి తరపున న్యాయవాది వాదనలు విని అనిల్ పై దొంగతనం, ఇంటిలోకి దొంగతనం చేయాలనే ఉద్దేశంతో ప్రవేశించిన నేరాలలో నేర నిరూపణ నిర్దారణ అయినట్లు జడ్జి సరళ రాణి పేర్కొన్నారు. దొంగతనం నేరానికి గాను రెండు సంవత్సరాల సాదారణ జైలుశిక్ష, దొంగతనం చేయాడానికి ఇంటిలోకి ప్రవేశించినందున రెండు సంవత్సరాల జైలుశిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. రెండు శిక్షలు ఏక కాలంలో అనుభవించాలని జడ్జి తమ తీర్పులో వ్రాశారని ఎపిపి రామకృష్ణ తెలిపారు.

# చెరువులో దూకి గ్రామపంచాయతీ సిబ్బంది మృతి

### కుటుంబ కలహాలే కారణం

బతుకమ్మభిక్కనూరు:గ్రామపంచాయతీ సిబ్బందిచెరువులో దూకి మృతి చెందిన ఘటనమండలంలో సోమవారం విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే భిక్కనూర్ మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న ఊరేప్రభాకర్ (49) నిన్న సాయంత్రం నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంత వెతికినా ఆచూకీలభించలేదు.ఈ రోజు ఉదయం గ్రామ శివారులోని బొబ్బిలిచెరువు కట్టపై ఎక్సెల్ చెప్పులు కనబడడంతో స్థానికులు, గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు ఉన్నాయని, దీంతో మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని గ్రామస్తులు చెబుతున్నారు.భిక్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# మంత్రి కొండా సురేఖ ఇచ్చిన డిప్యూటేషన్లు రద్దు

### డిప్యూటేషన్లు రద్దు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, బతుకమ్మ : తెలంగాణలో గత వారం రోజులుగా అధికార పార్టీలో జరుగుతున్న పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ప్రధానంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ లక్ష్యంగా జరుగుతున్న చర్యలు ప్రభుత్వం సీరియస్ గా ఉందని చెప్పకనే చెబుతుంది. ఇటీవల మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను కాంగ్రెస్ సీరియస్ గా తీసుకున్నట్లు కనిపిస్తుంది. విదేశీ పర్యటనను ముగించుకుని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రాగానే కొండా సురేఖకు షాక్ తగిలింది. అటవీ శాఖలో మంత్రిగా కొండా సురేఖ ఇచ్చిన డిప్యూటేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారం మంత్రివర్గంతో పాటు కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా సంబంధిత మంత్రికి తెలియకుండా ఎలాంటి ఉత్తర్వులు రద్దు జరుగదు. కానీ దేవాదాయ,అటవీ శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొండా సురేఖ శైలిపై వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో పాటు ఎమ్మెల్యేలు కూడా ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పసి హృదయాలను గేలవాలి

### డీఆర్‌డీఏ (డిపిఎం) రాచాయ్య




మోర్తాడ్, బతుకమ్మ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కుట్టుతున్న పిల్లల ఏకరూప దుస్తువులు పిల్లలు ధరించినప్పుడు వాళ్ళ హృదయాలను గెలిచేలా దుస్తులను అందంగా కుట్టాలని నిజామాబాద్ జిల్లా డిఆర్ డీ ఏ (డిపిఎం) రాచాయ్య అన్నారు. వేల్పూర్ మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు కుడుతున్న పాఠశాల యూనిఫామ్ దుస్తువులను సోమవారం ఆయన పరిశీలించారు. కుట్టేటప్పుడు ఎటువంటి పొరపాట్లు జరగకుండా సక్రమంగా కుట్టాలని పిల్లలు దుస్తులు ధరించినప్పుడు నూతన ఉత్సాహం కలిగే విధంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపిఎం బత్తుల మాణిక్యం, సీసీలు వెన్న మురళి, సాయన్న సరళ, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.




# ఈద్ మీలాద్ ఉన్ నబీ వేడుకలకు ముస్తాబు..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ఇస్లాం చివరి దైవప్రవక్తయైన హాజ్రాత్ మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సోదరులు రుద్రూర్ మండలంలోని గ్రామాలలో మజీదులు ప్రధాన వీధులను రంగురంగుల లైట్లతో, ఫ్లెక్సీలు, జెండాలతో అలంకరించారు. ఈద్ మీలాద్ ఉన్ నబీ పండగను బుధవారం నాడు ఘనంగా నిర్వహించనున్నట్లు మీలాద్ కమిటీ సభ్యులు తెలియజేశారు. హాజ్రాత్ మొహ్మద్ ప్రవక్త జన్మదినన్ని ఈద్ మిలాద్-ఉన్-నబీగా ముస్లింలు జరుపుకుంటారని, ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మూడో నెల రబీ-అల్-అవ్వల్‌లో పౌర్ణమి ముందురోజు హాజ్రాత్ మహ్మద్ ప్రవక్త జన్మించినట్టు వారు తెలియజేశారు. అనంత కరుణామయుడైన అల్లాహ్ సర్వమానవాళి శ్రేయస్సు, శాంతిని నెలకొల్పడం కోసం ఆఖరి ప్రవక్తగా హాజ్రాత్ మహమ్మద్‌ను ఎన్నుకున్నట్టు అంతిమ దైవ గ్రంథం పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో చెప్పబడిందిని అన్నారు. విశ్వ ప్రవక్త హాజ్రాత్ మహమ్మద్ కేవలం ముస్లింల కోసం కాదని సర్వ కోటి జీవరాశులకు ఈ విశ్వానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని తెలిపారు. అందుకే ఆయన జన్మదినాన్ని పండగగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని వారు తెలియజేశారు.



## గాలితోపాటు రక్తంలో మార్పులు!



వాతావరణంలో ఏటికేడూ కార్బన్ డయాక్సైడ్ పరిమాణం పెరుగుతున్నది. అయితే ఇది రక్తంలోనూ మార్పులకు కారణమవుతున్నదా... అన్న ప్రశ్నను లేవనెత్తుతున్నది తాజా పరిశోధన. ఇందులో భాగంగా, అమెరికా ప్రజల రెండు దశాబ్దాల ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు, రక్తంలోని కొన్ని ముఖ్యమైన పదార్థాల స్థాయుల్లో కాలక్రమేణా మార్పులను గుర్తించారు. ఈ అధ్యయనాన్ని ఆస్ట్రేలియాలోని కిడ్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కర్టిన్ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియన్ నేషనల్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు నిర్వహించారు. అమెరికా జాతీయ ఆరోగ్య-పోషకాహార పరీక్షల సమాచారాన్ని ఉపయోగించి, 1999 నుంచి 2020 వరకు ప్రతి రెండేండ్లకు సుమారు 7,000 మందికి రక్త పరీక్షలు నిర్వహించి సమాచారాన్ని విశ్లేషించారు. ఈ ఫలితాల్లో రక్తంలో బైకార్బొనేట్ స్థాయి పెరిగినట్టుగా గుర్తించారు.

1999తో పోలిస్తే 2019-20 నాటికి దాని సగటు స్థాయి సుమారు ఏడు శాతం పెరిగిందట. అదే సమయంలో రక్తంలోని క్యాల్షియం దాదాపు రెండు శాతం, ఫాస్ఫరస్ సుమారు ఏడు శాతం తగ్గినట్లు పరిశోధకులు లెక్కగట్టారు. ఈ మార్పులు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ పెరుగుదలతో సమాంతరంగా సాగినట్లు విశ్లేషణలో తేలింది. శరీరం రక్తంలోని అమ్ల-క్షార సమతుల్యతను చాలా జాగ్రత్తగా నియంత్రిస్తుంది. కార్బన్ డయాక్సైడ్ పెరిగినప్పుడు దాన్ని సమతుల్యం చేయడంలో బైకార్బొనేట్ కీలక పాత్ర పోషిస్తుంది. పరిశోధకుల అంచనా ప్రకారం ప్రస్తుత ధోరణి ఇలాగే కొనసాగితే, రక్తంలోని బైకార్బొనేట్ స్థాయి కొన్ని దశాబ్దాల్లో ఆరోగ్యకరమైన వ్యక్తికి ఉండవలసిన దానిలో గరిష్ఠ పరిమితికి చేరువయ్యే అవకాశం ఉంది. అలాగే క్యాల్షియం, ఫాస్ఫరస్‌లు అతి తక్కువ స్థాయికి పడిపోయే ప్రమాదం కనిపిస్తున్నదట. కాబట్టి వాతావరణ మార్పు ప్రభావం ఉష్ణోగ్రతల్లోనే కాదు... శరీరంలోనూ ప్రతిబింబించే అవకాశం ఉందా? అన్న కొత్త ప్రశ్నను ఈ పరిశోధన మన ముందు ఉంచుతున్నది.

# శాంతిభద్రతలపై ముందస్తు చర్యలు

### జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, బతుకమ్మ :మిలాద్-ఉన్-నబీ వేడుకల నేపథ్యంలో ఇన్‌చార్జ్ డీఐజీ, జోన్-××× సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర పాల్గొన్నారు. వేడుకలు ప్రశాంతంగా జరిగేలా బందోబస్తు, ముందస్తు సమన్వయం, పర్యవేక్షణపై సూచనలు చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర జిల్లా పోలీసు అధికారులతో మరో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పోలీస్ స్టేషన్ల వారీగా జరగనున్న మిలాద్-ఉన్-నబీ కార్యక్రమాల పూర్తి వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమాల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.







# మిలాద్-ఉన్-నబీని శాంతియుతంగా జరుపుకోవాలి: డీఎస్పీ విఠల్‌రెడ్డి

### ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం

బాన్సువాడ బతుకమ్మ : మిలాద్-ఉన్-నబీ పండుగను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని డీఎస్పీ విఠల్‌రెడ్డి సూచించారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ నాయకులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించే సమయంలో పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మత సామరస్యానికి భంగం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత పెద్దలు, యువత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ సీఐ తుల శ్రీధర్,మైనారిటీ మత పెద్దలు,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో రెండు రకాల పనీర్‌లు ఉంటాయని తెలుసా.. అసలైన పనీర్‌ను ఎలా గుర్తించాలంటే..?

భారతీయ వంటకాల్లో పనీర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రోటీన్‌తోపాటు కాల్షియం వంటి పోషకాలను అందించే పనీర్‌ను చాలామంది క్రమం తప్పకుండా తీసుకుంటారు. అయితే మార్కెట్‌లో ఫ్రెష్ పనీర్‌కు ప్రత్యామ్నాయంగా అనలాగ్ పనీర్ కూడా లభిస్తోంది. రెండూ చూడడానికి, రుచి, ఆకృతిలో దాదాపు ఒకేలా కనిపించినప్పటికీ, వాటి తయారీ విధానం, పోషక విలువలు, ఆరోగ్యంపై ప్రభావంలో గణనీయమైన తేడాలు ఉంటాయి. అందువల్ల పనీర్ కొనుగోలు చేసేటప్పుడు అది నిజమైన పాలతో తయారైనదా లేదా అనలాగ్ పనీరా అనే విషయాన్ని తెలుసుకోవడం ముఖ్యం. సాధారణంగా ఫ్రెష్ పనీర్‌ను ఆవు పాలతో తయారు చేస్తారు. దీనికి విరుద్ధంగా అనలాగ్ పనీర్‌లో కూరగాయల కొవ్వులు, వెజిటబుల్ ఆయిల్స్, పాలు లేదా పాల పదార్థాలు, స్టార్చ్‌లు, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు, ఇతర యాడిటివ్స్ వంటి పదార్థాలను ఉపయోగించి పనీర్‌లా కనిపించేలా తయారు చేస్తారు. తయారీదారుని బట్టి ఉపయోగించే పదార్థాల పరిమాణం మారుతుంది. అందువల్ల అనలాగ్ పనీర్‌కు ఒకే విధమైన స్థిరమైన పోషక విలువ ఉండదు.

పోషక విలువలు ఎలా ఉంటాయి..

భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) ప్రకారం 100 గ్రాముల ఫ్రెష్ పనీర్‌లో సుమారు 265 కేలరీలు, 18.3 గ్రాముల ప్రోటీన్, 20.8 గ్రాముల కొవ్వు, 1.2 గ్రాముల కార్బొహైడ్రేట్లు ఉంటాయి. అలాగే సుమారు 480 మిల్లీగ్రాముల కాల్షియం, 290 మిల్లీగ్రాముల ఫాస్ఫరస్, 0.2 మిల్లీగ్రాముల ఐరన్, 22 మిల్లీగ్రాముల సోడియం, 0.8 మిల్లీగ్రాముల జింక్ లభిస్తాయి. అనలాగ్ పనీర్‌లో మాత్రం తయారీ విధానాన్ని బట్టి పోషక విలువలు మారుతాయి. అందుబాటులో ఉన్న అంచనాల ప్రకారం 100 గ్రాముల అనలాగ్ పనీర్‌లో సుమారు 250 నుంచి 320 కేలరీలు, 6 నుంచి 15 గ్రాముల ప్రోటీన్, 18 నుంచి 25 గ్రాముల కొవ్వు, 5 నుంచి 15 గ్రాముల కార్బొహైడ్రేట్లు, 100 నుంచి 400 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటాయి. అంటే ఫ్రెష్ పనీర్‌తో పోలిస్తే అనలాగ్ పనీర్‌లో ప్రోటీన్ పరిమాణం తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. ఫ్రెష్ పనీర్ తయారీ ప్రక్రియ తక్కువగా ప్రాసెస్ చేసిందిగా ఉండటంతో కేసిన్, వెయ్ వంటి పాల ప్రోటీన్లు అందుతాయి. అందువల్ల ప్రోటీన్ అవసరం ఉన్నవారికి ఫ్రెష్ పనీర్ మెరుగైన ఎంపికగా ఉంటుంది. తక్కువ పరిమాణంలో తీసుకున్నా ప్రోటీన్ కారణంగా ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

అనలాగ్ పనీర్‌తో ప్రతికూల ప్రభావాలు..

అనలాగ్ పనీర్ తక్కువ ధర, ఒకే విధమైన ఆకృతి, ఎక్కువకాలం నిల్వ ఉండే లక్షణాల కారణంగా మార్కెట్‌లో ఉపయోగంలో ఉంది. అయితే ఇందులో ఎక్కువగా ప్రాసెస్ చేసిన పదార్థాలు ఉండే అవకాశం ఉండటంతో ఫ్రెష్ పనీర్‌తో పోలిస్తే పోషక విలువ తక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ప్రోటీన్ సాంద్రత తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అనలాగ్ పనీర్‌ను తరచూ తీసుకోవడం వల్ల కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. తయారీ విధానాన్ని బట్టి ఇందులో సోడియం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలు జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అలాగే సూక్ష్మపోషకాల సాంద్రత తక్కువగా ఉండటం వల్ల ఇది పోషకపరంగా ఫ్రెష్ పనీర్ కంటే తక్కువ స్థాయిలో ఉంటుంది. ప్రోటీన్ తక్కువగా ఉంటే కడుపు నిండిన భావన కూడా తగ్గి, ఎక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. అనలాగ్ పనీర్‌ను గుర్తించడానికి ముందుగా ప్యాకెట్‌పై ఉన్న పదార్థాల జాబితాను పరిశీలించాలి. వెజిటబుల్ ఫ్యాట్స్, ఆయిల్స్, స్టార్చ్‌లు, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు వంటి పదార్థాలు ఉన్నాయా అనేది చూడాలి. కేవలం పనీర్ రంగు లేదా ఆకృతిని చూసి అది ఫ్రెష్ పనీర్ అని నిర్ణయించకూడదు.

ఆకృతిలో తేడాలు..

ఆకృతిలో కూడా కొంత తేడా కనిపిస్తుంది. అనలాగ్ పనీర్ సాధారణంగా కొంత గట్టిగా, ఎక్కువ ఎలాస్టిక్‌గా ఉంటుంది. వండినప్పుడు కూడా సులభంగా తన ఆకృతిని కోల్పోకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఫ్రెష్ పనీర్ మాత్రం మరింత సహజమైన, తాజా రుచిని కలిగి ఉంటుంది. వీలైనంత వరకు రోజూ పాల ఉత్పత్తులు తయారు చేసే నమ్మకమైన డెయిరీలు లేదా విశ్వసనీయ వనరుల నుంచి పనీర్‌ను కొనుగోలు చేయాలి. బరువు తగ్గడం లేదా ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేవారికి కూడా ఫ్రెష్ పనీర్ ఉపయోగకరమైన ఎంపికగా ఉంటుంది. ఇందులో ఉండే అధిక-నాణ్యత ప్రోటీన్ కండరాల పునరుద్ధరణకు తోడ్పడుతుంది.



తక్కువ పరిమాణంలో తీసుకున్నా ప్రోటీన్ కారణంగా కడుపు నిండిన భావన కలిగిస్తుంది. అయితే మొత్తం కేలరీలు, కొవ్వు పరిమాణం, తీసుకునే పరిమాణం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అనలాగ్ పనీర్ విషయంలో మాత్రం దాని కచ్చితమైన పోషక విలువ తయారీదారు ఉపయోగించిన పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ప్యాకెట్‌పై ఉన్న ఫుడ్ లేబుల్‌ను పూర్తిగా చదివిన తర్వాతే కొనుగోలు చేయడం మంచిది. కేవలం తక్కువ ధర లేదా ఎక్కువకాలం నిల్వ ఉండటం వంటి కారణాలతో దానిని తరచూ తీసుకోవడం కంటే, అందులో ఉపయోగించిన పదార్థాలను పరిశీలించడం ముఖ్యం.

వివరాలను పరిశీలించాలి..

పిల్లలు, క్రీడాకారులు, వృద్ధులు, ఎక్కువ ప్రోటీన్ అవసరమయ్యే వారు, అనారోగ్యం నుంచి కోలుకుంటున్న వారు తదితర వర్గాలకు ఫ్రెష్ పనీర్ మెరుగైన ఎంపికగా నిలుస్తుంది. ముఖ్యంగా పెరుగుతున్న వయసులో ఉన్నవారు లేదా ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని జీర్ణించుకోవడంలో ఇబ్బంది ఉండే వారు ఫ్రెష్ పనీర్‌ను ఎంచుకోవడం మంచిది. ఫ్రెష్ పనీర్, అనలాగ్ పనీర్ రెండూ ఒకేలా కనిపించినప్పటికీ వాటి తయారీ విధానం, ప్రోటీన్, కొవ్వు, కాల్షియం వంటి పోషకాల పరిమాణం భిన్నంగా ఉంటుంది. అందువల్ల పనీర్ కొనుగోలు చేసే ముందు లేబుల్‌ను చదవడం, పదార్థాలను పరిశీలించడం, విశ్వసనీయ వనరుల నుంచి కొనుగోలు చేయడం చాలా ముఖ్యం. రోజువారీ ఆహారంలో పనీర్‌ను చేర్చుకునే వారు సాధ్యమైనంత వరకు ఫ్రెష్ పనీర్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అధిక ప్రాసెసింగ్‌కు గురైన ప్రత్యామ్నాయాలను తగ్గించవచ్చు.